క్లుప్తంగా

ప్రజలకు మేలు చేసేందుకే జగనన్న సురక్ష



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆదిమూలపు సతీష్

కర్నూలు (హాస్పిటల్) : దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలేమైనా ఉంటే తెలుసుకుని పరిష్కారం చూపించే దిశగా చేస్తున్న వినూత్న కార్యక్రమం జగనన్న సురక్ష అని వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిమూలపు సతీష్ చెప్పా రు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి శనివారం స్థానిక గాయత్రి ఎస్టేట్‌లోని గీతాంజలి నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థినులకు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో మిగిలిపోయిన లబ్ధిదారులకు మంచి చేయడమే జగనన్న సురక్ష అని అన్నా రు.కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వైద్య విభా గం జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ హరికృష్ణ, గీతాంజలి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ పెరుగు విజయవర్ధన్‌రెడ్డి, భార్గవి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లీశ్వరి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కెట్లోకి మారుతీ సుజుకీ జిమ్నీ జీప్



మారుతీ సుజుకీ జిమ్నీ జీప్‌ను ఆవిష్కరిస్తున్న నగర మేయర్ బీవై రామయ్య

కర్నూలు (టౌన్): నగరంలోని సంతోష్‌నగర్‌లో ఉన్న ఎంఎస్‌ఏ మోటార్స్ నెక్సా షోరూంలో శనివారం మారుతీ సుజుకీ జిమ్నీ జీప్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన మేయర్ బీవై రామయ్య మాట్లాడుతూ మారుతీ సుజుకీ కంపెనీకి దేశ వ్యాప్తంగా మంచి పేరు ఉందన్నారు. క్వాలిటీ, మైలేజీ, ధృఢత్వంతో వినియోగదారుల మన్ననలు పొందిందన్నారు. ఎంఎస్ మోటార్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లు షాహెద్ అలీఖాన్, అహ్మద్ అలీఖాన్ మాట్లాడుతూ మారుతీ సుజుకీ జిమ్నీ జీప్ 7 కలర్స్‌లలో వస్తుందన్నారు. ఎక్స్ షోరూం ధర రూ. 12.70 లక్షల నుంచి రూ.15.05 లక్షల వరకు ఉందన్నారు. కార్యక్రమంలో ఆ సంస్థ జనరల్ మేనేజర్ కళ్యాణ్‌కుమార్ పాల్గొన్నారు.

నలువైపులా నగర అభివృద్ధి

- 26 తీర్మానాలకు స్టాండింగ్ కమిటీ ఆమోద ముద్ర
- అభివృద్ధి పనులకు రూ.8.30 కోట్లు కేటాయింపు
- కిడ్స్ వరల్డ్ కూడలిలో టవర్ క్లాక్ నిర్మాణం
- నగర మేయర్ బీవై రామయ్య



నగరపాలక స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న నగర మేయర్ బీవై రామయ్య

కర్నూలు (టౌన్): నగరం నలుదిశలా అభివృద్ధిని విస్తరిస్తున్నట్లు నగర మేయర్ బీవై రామయ్య స్పష్టం చేశారు. శనివారం స్థానిక నగరపాలకలోని మేయర్ చాంబర్‌లో స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. నగరపాలక కమిషనర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొని అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించారు. అన్ని వార్డులకు సమన్యాయం చేస్తూ మొత్తం 26 తీర్మానాలను స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమోదించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని 52 వార్డుల అభివృద్ధికి పాలక వర్గం కట్టుబడి ఉందన్నారు. రెండేళ్ల వ్యవధిలోనే యుద్ధ ప్రాతిపదికన నగరంలో రూ.505 కోట్లు విలువ చేసే ప్రగతి పనులు చేపట్టామన్నారు. అనంతరం రూ.8.30 కోట్లతో అభివృద్ధి పనులకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. సమావేశంలో నగరపాలక కమిషనర్ భార్గవ్‌తేజ, స్టాండింగ్ కమిటీ సభ్యులు పల్లవి, సాన శ్రీనివాసులు, వైజా అరుణా, మల్లికాబేగం, రాజేశ్వర రెడ్డి, మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, డీసీపీ మోహన్ కుమార్, ఎంఈలు శేషసాయి, షాకీర్ హుస్సేన్, టీపీఆర్‌ఓ వెంకటలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ రామక్రిష్ణ పాల్గొన్నారు.

ఆమోదించిన తీర్మానాల్లో ముఖ్యమైనవి కొన్ని ..

- ఏపీఎస్ ఆర్టీసీ సూచించిన 47 బస్ షెల్టర్ల ఆధునికీకరణకు టెండర్ పిలవడం
- 15 ఎంఎల్‌డీ వద్ద జనరేటర్ కొనుగోలు చేయడం, ప్రత్యేకరూమ్ నిర్మాణానికి రూ. 62 లక్షలు కేటాయింపు
- అల్లూరి సీతారామరాజు నగర్‌లో కేసీ కెనాల్ ఇరువైపులా నడకదారి, సుందరీకరణ పనులకు రూ. 50 లక్షలు కేటాయింపు
- బుధవారపేటలో మెడికల్ కాలేజీ నుంచి శ్మశాన వాటిక వరకు రూ. 49.80 లక్షలతో 150 డబ్ల్యూ ఎల్‌ఈడీ లైటింగ్ ఏర్పాటు
- కిడ్స్ వరల్డ్ కూడలిలో రూ.50 లక్షలతో టవర్ క్లాక్ ఏర్పాటు
- ప్రతి వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం

సంక్షిప్త సమాచారం

మౌలిక వసతులు కల్పించాలి

కర్నూలు (రూరల్): నగరంలోని జగన్నాథ గట్టుపై ఉన్న ఇందిరమ్మ గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని ఇందిరమ్మ గృహా లబ్ధిదారుల సాధన సమితి కన్వీనర్ కె. జగన్నాథం డిమాండ్ చేశారు. ఈ అంశంపై స్వామి రెడ్డి నగర్‌లో ఇందిరమ్మ గృహా లబ్ధిదారులతో సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో సీపీఐనగర కార్యదర్శి రామకృష్ణ రెడ్డి, సీపీఐ నాయకులు రామాంజనేయులు గౌడ్, కోటమ్మ, మోహన్, పార్వతమ్మ, రత్నమ్మ పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి

కర్నూలు కల్చరల్: భారతీయ జనతా పార్టీ సర్కారుతోనే దేశాభివృద్ధి జరుగుతోందని కేంద్ర కమ్యూనికేషన్, ఐటీ శాఖ మంత్రి దేవ్ సిన్హా చౌహాన్ అన్నారు. సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన శనివారం కర్నూలు ఓల్డ్‌సిటీలో పర్యటించారు. రాజస్థాన్ విష్ణు సమాజ్ సంఘం అమ్మవారి గుడిలో సంఘం నాయకులతో సమావేశమయ్యారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టి 9 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు, దేశ అభివృద్ధికి తీసుకున్న అంశాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు డాక్టర్ పార్థసారథి,చంద్రమౌళి, రామస్వామి, కాళింగి నరసింహ వర్మ, కాశీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

కేసు నమోదు చేయాలి

కర్నూలు(అర్బన్): జిల్లాలోని గోనెగండ్ల మండలం గంజహళ్లి గ్రామంలో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం సంఘటనకు సంబంధించి నిందితులపై అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని జిల్లా శ్రీభగీరథసగర/ఉప్పర సంఘం అధ్యక్షుడు డి. రాముడు కోరారు. ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో త్వరితగతిన విచారించి కఠినంగా శిక్షించాలన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, రూ.10 లక్షల పరిహారంతో పాటు ఐదు ఎకరాల భూమి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. బాధితులకు న్యాయం చేయాలని ఈ నెల 26వ తేదీన అన్ని ప్రజా, మహిళా సంఘాలను కలుపుకుని కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

నూతన విద్యావిధానంతో ఉజ్వల భవిష్యత్

కర్నూలు (న్యూసిటీ) : జాతీయ నూతన విద్యావిధానంలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని రాయలసీమ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎ.ఆనందరావు అన్నారు. శనివారం స్థానిక సెయింట్ జోసఫ్స్ డిగ్రీ కళాశాలలో సింగిల్ మేజర్ సబ్జెక్టులపై నిర్వహించిన అవగాహన సదస్సుకు వీసీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కళాశాల డీన్ అడ్మినిస్ట్రేషన్ వై.శౌరీలు రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శాంత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సీవీ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

కర్నూలు(రూరల్) : రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 30న విజయవాడలో నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ కోరారు. శనివారం నగరంలోని కేకే భవన్‌లో ధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు సూరి, గిడ్డయ్య, ఓంకార్, కౌలుట్లయ్య, రాజు, సోమేష్, మద్దిలేటి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

పశువులను కాపాడిన పోలీసులు

కర్నూలు: బక్రీదు పండుగ నేపథ్యంలో వధించేందుకు వ్యాపారులు తరలిస్తున్న గోవులను పోలీసులు కాపాడి కర్నూలు శివారులోని గాయత్రి గోశాలకు చేర్చారు. తెలంగాణ రాష్ట్రం పెబ్బేరు సంతలో కొనుగోలు చేసి ఇద్దరు వ్యాపారులు రెండు వాహనాల్లో కర్నూలుకు తీసుకొస్తుండగా కర్నూలు అర్బన్ తాలూకా సీఐ శ్రీరామ్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించి ఎనిమిది పశువులను స్వాధీనం చేసుకుని గాయత్రి గోశాలకు తరలించారు.

జగనన్న సురక్షను వినియోగించుకోండి

కర్నూలు (టౌన్): జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నగర ప్రజలు వినియోగించుకోవాలని నగరపాలక కమిషనర్ భార్గవ్‌తేజ అన్నారు. శనివారం స్థానిక నగరంలోని 11 వ వార్డు 27 వ సచివాలయం పరిధిలోని ఖడక్‌పురాలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో కలిసి ఇంటింటికి సర్వే నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్, స్పెషల్ ఆఫీసర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆట్యా-పాట్యా క్రీడను ఆదరించాలి

కర్నూలు(రూరల్): ఆట్యా-పాట్యా క్రీడను ఆదరించాలని జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు. శనివారం నగరంలోని బి.క్యాంప్ క్రీడా మైదానంలో జిల్లాస్థాయి ఆట్యా-పాట్యా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్చరీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరత్నమయ్య, నెట్‌బాల్ కార్యదర్శి వంశీ, రెజ్లింగ్ చిట్టిబాబు, రాముడు, వ్యాయామ ఉపాధ్యాయులు నాగేశ్వరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

కర్నూలు (రూరల్): నగరంలోని ఇందిరాగాంధీ నగర్ సుందరయ్య భవన్‌లో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కన్వీనర్ జేఎన్ శేషయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. బీపీ, షుగర్, పక్షవాతం, మూర్ఛ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వారు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవసరమైన వారికి రెండు నెలలకు సరిపడా మందులను ఉచితంగా ఇస్తామన్నారు.

గడప గడపకూ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల క్యాలెండర్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

కల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నట్లు వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం కల్లూరు అర్బన్ 33వ వార్డులో స్థానిక కార్పొరేటర్ నరసింహులు ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టీడీపీ నాయకులకే సంక్షేమ పథకాలు అందేవని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. పారదర్శక పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌ను వచ్చే ఎన్నికల్లో మరోసారి గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీనివాసులు, సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, కల్లూరు సింగిల్ విండో చైర్మన్ శివశంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రంగప్ప, దేవపూజ ధనుంజయ ఆచారి, కె.పుల్లారెడ్డి, హనుమంతురెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జగదీష్, భాస్కర్, తిరుపాల్, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

కర్నూలు కల్చరల్ : రెండో దశ కింద గ్రామాల్లో చేపట్టిన రీసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ అంశాలపై జిల్లాలోని డివిజన్, మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రెండో దశలో కర్నూలు రెవెన్యూ డివిజన్ కింద 26 గ్రామాల్లో రీసర్వే పనులు జరుగుతున్నాయన్నారు. అందులో ఓర్వకల్లు, కర్నూలు రూరల్, వెల్దుర్తి మండలాల్లో పురోగతి చాలా తక్కువగా ఉందన్నారు. పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూహక్కు పత్రాల పంపిణీ సమయంలో తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్వో నాగేశ్వరరావు, డివిజన్, మండల స్థాయి రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

నాసిరకం గుడ్లు సరఫరా చేస్తే చర్యలు

అంగన్‌వాడీ కేంద్రాలకు నాసిరకం గుడ్లను సరఫరా చేసినట్లు అయితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య హెచ్చరించారు. శనివారం జేసీ చాంబర్‌లో ఐసీడీఎస్, పౌర సంబంధాల అధికారులు, కాంట్రాక్టర్లతో ఆమె సమీక్ష నిర్వహించారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలకు పౌష్టికాహారం సకాలంలో చేర్చాలన్నారు. కాంట్రాక్టర్ల సమయం ముగియడంతో మరో రెండు నెలలు పొడిగించామన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ ఉమామహేశ్వరి, కర్నూలు సీడీపీవో అనురాధమ్మ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఆచార్యులు పాల్గొన్నారు.

హైదరాబాద్ స్వీట్ హౌస్ ప్రారంభం



స్వీట్ హౌస్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి దేవ్‌సిన్హాచౌహాన్

కర్నూలు(న్యూటౌన్): నగరంలోని వైఎస్సార్ సర్కి ల్ సమీపంలో ఏర్పాటు చేసిన హైదరాబాద్ స్వీట్ హౌస్‌ను శనివారం కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి దేవ్ సిన్హాచౌహాన్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ స్వీట్స్ రుచులు ఎంతో అద్భుతమన్నారు. స్వీట్ హౌస్ అధినేత అంబాలగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తాము నాణ్యతలో రాజీపడకుండా నెయ్యి, పాలు, బాదం, కాజుతో స్వీట్స్‌ను తయారు చేస్తున్నామన్నారు. బిస్కెట్లు, కూల్ కేక్‌లు, చాక్లెట్స్‌తో పాటు రకరకాల స్వీట్లను తయారు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కర్నూలు నగర మేయర్ బీవై రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, హైదరాబాద్ స్వీట్ హౌస్ నిర్వాహకులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, అంబాల రామకృష్ణారెడ్డి, అంబాల సూర్యకిరణ్‌రెడ్డి , నగర ప్రముఖులు పాల్గొన్నారు.